# మహా పత్రిక

వర

6-3-2026






## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

06



## మామునూరు ఎయిర్పోర్ట్ కొత్త హద్దుల పరిశీలన

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనుల నేపథ్యం లో కొత్తగా భూసేకరణ చేసి హద్దులు నిర్ణయించిన ప్రాంతాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, కొత్తగా సేకరించిన భూముల సర్వే నంబర్లు అలాగే నిర్ణయించిన హద్దులను పరిశీలించారు.



# సమగ్ర సమాచారంతో నివేదికలు సిద్ధం చేయాలి

### 99 రోజుల ప్రగతిని నివేదిక రూపంలో సమర్పించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం వరంగల్ కలెక్టరేట్‌లో సంబంధిత అధికారుల తో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వ హించనున్న సమా వేశానికి అధికారులు సమగ్రంగా సిద్ధం కావాలని ఆదేశించారు.



04

## సమగ్ర సమాచారంతో బడ్జెట్‌కు రూపకల్పన చేయాలి

- అందరికీ ఆమోదయోగ్యంగా బడ్జెట్ ఉండేలా చూసుకోవాలి
- నగర మేయర్ గుండు సుధారాణి
- జిల్లాకలెక్టర్ తో కలిసి విభాగాల అధికారులతో సమీక్షించిన మేయర్
- ఆయా విభాగాలు వాస్తవ సమాచారం అందజేయాలన్న మేయర్, కమిషనర్

సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పన పై జీ డబ్ల్యూ ఎం సి కి చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా బడ్జెట్ రూపకల్పనకు పలు సూచనలు చేశారు.

మహా వరంగల్ బ్యూరో

# న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**హన్మకొండ మహా:** వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న కమిషనర్ కు ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్ప గుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల ప్రజల జీవన శైలి, ను అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పని తీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబందించి రికార్డులను పరిశీలించి సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలిపారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి స్టేషనరీ అందించిన ప్రేరణ ఫౌండేషన్



**హన్మకొండ మహా:** హన్మకొండ ఏకశిలా పార్క్ లో గురువారం – విశ్రాంత ఉద్యోగుల అవిశ్రాంత శ్రమ – విద్యాభివృద్ధి దిశగా ప్రేరణ ఫౌండేషన్ ద్వారా పాకాల సమీపం లోని గంగారం ప్రాంతంలో విద్యాభివృద్ధి పథకంలో భాగంగా వాలంటీర్లు కొన్ని పుస్తకాలు, నోటు బుక్కులు, పలకలు బలపాలు తదితర సామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర రెడ్డి, అశోక్, శ్రీనివాస్, శ్రీలత రెడ్డి తదితరులతో రిటైర్డ్ సహాయ కార్మిక కమిషనర్ అంతర్జాతీయ క్రీడా విజేత వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ భారతి కురకుల పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్పోర్ట్ కొత్త హద్దుల పరిశీలన

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనుల నేపథ్యంలో కొత్తగా భూసేకరణ చేసి హద్దులు నిర్ణయించిన ప్రాంతాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, కొత్తగా సేకరించిన భూముల సర్వే నంబర్లు అలాగే నిర్ణయించిన హద్దులను పరిశీలించారు. భూహద్దుల నిర్ధారణ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సుమ, ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ ఈ రాం ప్రసాద్, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

### వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే

# రాహుల్ పర్యటన

### కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి ధ్వజం



**హన్మకొండ మహా:** గత రెండేళ్లుగా వరుస ఓటములతో కుదేలైన రాహుల్ గాంధీ, తెలంగాణ పర్యటన ద్వారా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి విమర్శించారు. ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎదురైన పరాజయాలతో గాంధీ నామకత్వంపై ప్రజల్లో విశ్వాసం పూర్తిగా సన్నగిల్లిందని, తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో గత రెండేళ్ల పాలనలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ వైఫల్యాలపై నోరు మెదపని రాహుల్ గాంధీ, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే హైదరాబాద్ పర్యటనకు వచ్చారని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలు చేయడం, కేవలం తన ముఖ్యమంత్రి పదవిని భద్రపరుచుకోవడానికేనని విమర్శించారు. రాహుల్ పర్యటన వెనుక అసలు ఉద్దేశం రాజకీయాల కంటే 'కప్పం' వసూలు చేయడమేనని రావు పద్మ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. సుమారు 5 వేల కోట్లతో మహాత్మా గాంధీ పేరు మీద చేపడుతున్న పనుల కోసం పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చి వేస్తున్నా, రాహుల్ గాంధీ కనీసం స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి హెచ్చరించారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కలెక్టర్

## మండల తహసిల్దార్, ఎంపి డి ఓ కార్యాలయాల తనిఖీ





**హన్మకొండ మహా:** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గురువారం దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) నిధులతో నిర్మాణం చేపట్టిన డార్మెటరీ హాలు పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నిలిచిపోయి అసంపూర్తిగా ఉండటంపై వివరాలు తెలుసుకుని, పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయం లో అధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకొని భూ భారతి దరఖాస్తులు, సాదా బైనామా కేసుల వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సమీపంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) అమలుపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి పనులు, సిబ్బంది పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయానికి అదనపు గదుల నిర్మాణం అవసరమని ఎంపీడీవో నర్మద కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అందుకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.





## హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన మేయర్

**మహా వరంగల్ బ్యూరో:** ఇటీవల హన్మకొండ జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్ ను గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో నగర మేయర్ గుండు సుధారాణి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమిషనర్ గా సేవలు అందిస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్ గా నియామకం కావడం సంతోషంగా ఉందని ప్రజలకు మరింతగా వారి సేవలు అందిస్తారని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ జనార్ధన్, సి హెచ్ ఓ రమేష్, అకౌంట్స్ అధికారి శివ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఈ ఈ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా జేఏసి డైరీని ఆవిష్కరించిన మేయర్, కలెక్టర్



**మహా వరంగల్ బ్యూరో:** మహానగర పాలక సంస్థ జాయింట్ యాక్షన్ కమిటీ జే ఏ సి.2026 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భం గా రూపొందించిన డైరీ, క్యాలెండర్ ను నగర మేయర్ గుండు సుధారాణి హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జే ఏ సి నాయకులు బోట్ల బిక్షపతి మాదిగ, బోట్ల రమేష్ , ఎల్పుల ధర్మరాజు రాజారపు భాస్కర్, పోశాల స్వామి, రామకృష్ణ,సుఖద దేవరకొండ సమ్మయ్య, బొక్క ఎలియా, ఉదయ్ ,సత్యం, దామెరరాజు,సురేష్,ఇజ్రాయిల్ ఆదామ్, ఏకు సుధాకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు



**తొర్రూరు మహా:** తొర్రూరు మండలానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి మనమరాలు వివాహ మహోత్సవానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వారి దాంపత్య జీవితం నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగులో డ్రోన్లను వినియోగించుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో నాబార్డ్ పథకం కింద వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రైతు సేవా సహకార సొసైటీ (నందనం) కు డ్రోన్లను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా రైతు సేవా సహకార సొసైటీ (నందనం), పిఎసిఎస్ నర్సంపేట, పిఎసిఎస్ నెల్లికుదురు లకు అందించే మూడు డ్రోన్లకు సంబంధించిన వివరాలను వ్యోమిక్ డ్రోన్స్ సంస్థ ప్రతినిధులు హనుమ, జగదీష్ కలెక్టర్ కు తెలియజేశారు. ఒక డ్రోన్ ఎన్ని ఎకరాలలో స్ప్రే చేయగలదు, రైతులకు ఎలా ఉపయోగపడుతుంది, డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇచ్చారా అని తదితర వివరాలను కలెక్టర్ అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందులు సమర్ధవంతంగా పిచికారీ చేయడంతో పాటు సమయం, ఖర్చు తగ్గుతాయని రైతులు ఈ సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని తెలిపారు. రైతు సేవా సహకార సొసైటీ (నందనం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూరల్ మార్ట్ ను సందర్శించి మార్ట్ లో విక్రయానికి సిద్ధంగా ఉన్న వివిధ రకాల వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూరల్ మార్ట్ నిర్వహణ చాలా బాగుందని, ఇలాగే కొనసాగించాలని అన్నారు. రూరల్ మార్ట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, వరంగల్ అధికారి చైతన్య, హనుమకొండ, వరంగల్ జిల్లాల డిసిఓలు సంజీవరెడ్డి, నీరజ, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఏడిఏ ఆదిరెడ్డి, సహకార శాఖ ఏరియా అధికారి జగన్మోహన్ రావు, సర్పంచులు రఘు వంశీ, రాజు, తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.





# ఎంపీపీఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.. పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రత పై కలెక్టర్ ఆగ్రహం





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం లోని కమర్పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యం పై ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వండిన ఆహారం, నిల్వ ఉంచిన సరుకులను పరిశీలించి విద్యార్థులకు పోషకాహారం నాణ్యతగా అందేలా చూడాలని సూచించారు. ఇదే పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహార పదార్థాలు, వాటి నిల్వ విధానం గడువు తేదీలను పరిశీలించారు. పిల్లలకు ఎల్లప్పుడూ తాజా నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమా,తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సమాచారంతో బడ్జెట్‌కు రూపకల్పన చేయాలి

- అందరికీ ఆమోదయోగ్యంగా బడ్జెట్ ఉండేలా చూసుకోవాలి
- నగర మేయర్ గుండు సుధారాణి
- జిల్లాకలెక్టర్ తో కలిసి విభాగాల అధికారులతో సమీక్షించిన మేయర్
- ఆయా విభాగాలు వాస్తవ సమాచారం అందజేయాలన్న మేయర్, కమిషనర్





**మహా వరంగల్ బ్యూరో:** సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పన పై జీ డబ్ల్యూ ఎం సి కి చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా బడ్జెట్ రూపకల్పనకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, అకౌంట్స్ అధికారులతో పాటు ఆయా విభాగాల అధికారులు వివిధ విభాగాల్లోని అంశాలలో బల్దియా ఖర్చుపెడుతున్న, కేటాయించనున్న ఆర్థిక అంశాలను మేయర్, కలెక్టర్, కమిషనర్ కు వివరించారు. డ్జెట్ కు సంబంధించి ఆయా విభాగాలకు చెందిన అధికారులు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే కలెక్టర్/ కమిషనర్ కు సూచించాలని తద్వారా బడ్జెట్ సమగ్రంగా, ఆమోదయోగ్యంగా ఉండేలా రూపకల్పన చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. ఈ సమావేశం లో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ జనార్ధన్, అకౌంట్స్ అధికారి శివ లింగం, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ప్రతిభ, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, జే ఏ ఓ సరిత, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఈఈలు, డీఈ లు, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### శానిటేషన్, అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపు కోసం తనిఖీలు



**మహా వరంగల్ బ్యూరో:** నగరంలో చేపట్టిన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం హన్మకొండ పరిధి లో శానిటేషన్ తనిఖీలతో పాటు పూర్తి చేసిన వివిధ అభివృద్ధి పనుల కు బిల్లుల చెల్లింపు కోసం ప్రత్యక్షం గా కొలతలు వేసి పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా 6 వ డివిజన్ లోని బొక్కల గడ్డలో రోడ్లు, డ్రైన్ పనులను, 4వ డివిజన్ లో జ్యోతిరావు పూలే నగర్ లో రోడ్లు, డ్రైన్ పనులను, 29 వ డివిజన్ లోని రామన్న పేట లో రోడ్డు నిర్మాణ పనులు, 30 వ డివిజన్ లోని జూ పార్క్ లో నిర్మాణం కొనసాగుతున్న స్ట్రాం వాటర్ డ్రైన్ పనులతో పాటు పద్మాక్షి రోడ్ లో ఆర్ 1 కు చెందిన రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. అభివృద్ధి పనులను పరిశీలించే క్రమం లో చెత్త కుప్పలు ఉండడాన్ని గమనించిన కలెక్టర్ ఏ సమయంలో చెత్త కుప్పలను తీస్తున్నారని అడిగి తెలుసుకొని ఎప్పటికపుడు తొలగించాలన్నారు, స్వచ్ఛ ఆటో లు ప్రతి గృహం నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం డ్రైన్ ల క్లీనింగ్ జరగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, డి ఈ లు రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




**మహా వరంగల్ బ్యూరో:** ప్రజలు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కలిగి ఉన్నప్పటికీ వాటిని పాటించడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ముఖ్యంగా నేటి యువత ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని, క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ వల్ల అనేక ప్రాణాలను కాపాడవచ్చని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత అన్నారు. గురువారం ఆమె నగరంలోని సీకేఎం కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ.. నిబంధనలు అతిక్రమించడం వల్ల కలిగే అనర్థాలను కులం కుశంగా వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. అధిక వేగంతో వాహనం నడపడం వల్ల, రాంగ్ రూట్ లో వెళ్లడం వంటి చర్యలు తోటి ప్రయాణికులకు కూడా శాపంగా మారుతున్నాయని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులు తోటి విద్యార్థుల పట్ల గౌరవంగా ఉండాలని, కళాశాలలో క్రమశిక్షణను పాటించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థుల తో సీఐ రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్సిసి కెప్టెన్ సతీష్ కుమార్, సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి పార్టీ ద్రోహులే కారణం

**తొర్రూరు,మహా:** కాంగ్రెస్ లోనే కొనసాగుతున్నట్లు నటిస్తూ బీఆర్ఎస్ పార్టీతో చీకటి స్నేహం చేస్తున్న ద్రోహులను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. తొర్రూరుడివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వరరావు నివాసంలో గురువారం కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్,పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తి వంచన లేకుండా పోరాడామని,ఇరువురు పార్టీ ద్రోహులు బీఆర్ఎస్ తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ,ఇసుక,పోలీస్ సెటిల్మెంట్లు,ఇతర దందాలు జరగడం లేదన్నారు. దందాలకు,అక్రమ వసూళ్లకు, సెటిల్మెంట్లకు కేరాఫ్ గా నిలిచే ఇరువురు నాయకులకు అది మింగుడు పడలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు.ముమ్మాటికీ కాకిరాల హరిప్రసాద్, రామసహాయం కిషోర్ రెడ్డిలది ద్రోహ చరిత్ర అని,అడుగడుగునా వెన్నుపోట్లు..అనుక్షణం అబద్ధాలు.. వారి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట అని దుయ్యబట్టారు.బీఆర్ఎస్ కు కొమ్ముకాస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసినట్లు స్పష్టమైన



ఆధారాలు ఉన్నాయన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో,పంచాయతీ ఎన్నికల్లో 7 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల,కిషోర్ రెడ్డి లే కారణమన్నారు.వారికి బాధ్యత అప్పగించిన వార్డుల్లో, ఇతర వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారన్నారు.వారి తీరు వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు వివరించామన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా నిలిపి గెలిపించారని,వారిని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా చూపించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన కిషోర్ రెడ్డి, హరిప్రసాద్ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలగం శ్రీనివాస్,చెవిటి సధాకర్,చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,తాళ్లపల్లి రమేష్ గౌడ్, సురేందర్ రాజు, జాటోత్ రవి నాయక్, వెంకన్న యాదవ్, వెన్నెం సోమిరెడ్డి,గూడెల్లి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లిపై గొడ్డలితో దాడి



**తొర్రూరు, మహా:** అవసాన దశలో తల్లిదండ్రులకు ఆసరా ఉండాల్సిన సంతానం మానవత్వం మరిచి కన్నవారి పైనే కర్కశంగా దాడి చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల లచ్చమ్మ (70) పెన్షన్ పై ఆధారపడి జీవనం సాగిస్తుంది. ఆమె కుమారుడు చిట్టి మల్ల యాకయ్య (అజీమ్) పని పాట లేకుండా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్య అతడిని వదిలేసి పుట్టింటికి వెళ్ళింది.మద్యం కోసం రోజు కన్నతల్లిని వేధిస్తున్నాడు. బుధవారం రాత్రి భోజనం చేసి లచ్చమ్మ నిద్రలోకి జారుకుంది. ఆ సమయంలో తప్ప తాగి ఇంటికి వచ్చిన యాకయ్య నిద్రలో ఉన్న తల్లిని లేపి మద్యానికి డబ్బులు కావాలంటూ ఇబ్బంది పెట్టాడు. నా దగ్గర డబ్బులు లేవు నాయనా నన్ను వదిలేయరా అని బ్రతిమిలాడింది. నాకు డబ్బులు ఇవ్వాలని అంటూ ఆగ్రహంతో ఊగిపోతూ ఇంట్లో ఉన్న గొడ్డలితో తల్లి మెడ కాలు చేతుల పై నరికాడు. తీవ్ర రక్తస్రావంతో తల్లి విలవిలలాడింది. స్థానికులు గమనించి యాకయ్యను దూరంగా పంపించారు. అప్పటికే అపస్మారక స్థితికి చేరిన వృద్ధురాలిని స్థానికులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ఈ ఘటన పై స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.



# టిజిఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా కార్యక్రమాలు

## ప్రారంభించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్

**హన్మకొండ మహా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి లోని టీజీఓ భవన్ లో మహిళా గెజిటెడ్ అధికారులకు క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి శనివారం జరిగే కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయబడతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, ఆకవరం శ్రీనివాస్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, పిఎస్ ఫణి కుమార్, వరంగల్ కార్యదర్శి, సంజీవరెడ్డి, రాజేష్ కుమార్, మాధవరెడ్డి. టీజీవో విమెన్ వింగ్ ప్రతినిధులు మాధవి, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, శ్రీ ప్రియ, పవిత్ర, మాలతి, హేమలత, దీపిక, వింధ్య, చేతన, సౌజన్య, తన్వి, త్రివేణి, పవిత్ర, శృతి, పుష్పలత, రూపవతి, దుర్గాబాయి, దివ్య, మమత ప్రియాంక రాధిక రోహిణి లావణ్య రెడ్డి, వినీత, శృతి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద







మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళాలో పాల్గొన్న కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** మారుతున్న కాలంతో పాటు వాతావరణ పరిస్థితులు వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు పై కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు, యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా సందర్శించి రైతులతో ముచ్చటించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 2023-2025 మధ్య నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగు కార్యక్రమాలు, ప్రదర్శనలు, రైతు శిక్షణలు మరియు ఫలితాలను ప్రతిబింబించే రెండు సంవత్సరాల కార్యకలాపాల సీడీని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రీయ సూచనలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి పద్ధతిని రైతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ పద్ధతితో గులాబీ రంగు పురుగు ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని, కూలీల వ్యయం కూడా గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిపై రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, వరంగల్ జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్లు సారంగం, సారంగపాణి, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ నిర్మలతో పాటు కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ సాయికిరణ్, యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష, సాయి చంద్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఆధునిక పద్ధతులను ప్రోత్సహించే వేదికగా నిలిచింది.



# వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ ఎమ్మెల్యే



**హన్మకొండ మహా:** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**హన్మకొండ మహా:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారంలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హసన్ పర్తి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, భీమారం లోని శ్రీ సాయి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షకు హాజరైన వివరాలను అడిగి కేంద్రాలలో తగిన సదుపాయాలను కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో హసన్ పర్తి తహసిల్దార్ పి. కిరణ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు

# మండి బజార్ ప్రాంతాన్ని సందర్శించిన డిసిపి





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత గురువారం వరంగల్ మండి బజార్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎన్. కరుణాకర్ ఇంత జార్‌గంజ్ పోలీస్ స్టేషన్, మట్టేవాడ పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఎస్ఐ లతో ఆమె సమావేశమయ్యారు. మండి బజార్ ప్రాంతంలో అమలు చేయాల్సిన ట్రాఫిక్ మళ్లింపుల గురించి అధికారులకు వివరించి, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా సాఫీగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ఠ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతలను పరిరక్షించాలని డీసీపీ దారా కవిత మేడమ్ సూచించారు.

# ఆటో బోల్తా

## ముగ్గురికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు

**తొర్రూరు మహా:** తొర్రూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో దంతాలపల్లి వైపు వెళ్తున్న ఆటోను గుర్తుతెలియని డీసీఎం ఢీకొట్టగా ఇద్దరు మహిళలు ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఢీ కొట్టిన డీసీఎం వాహనాన్ని పోలీసులు కనిపెట్టడం లో పోలీసులు నిమగ్నమయ్యారు.









# విద్యార్థుల కాళ్లను కొరికిన ఎలుకలు

**హన్మకొండ మహా:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి ఎర్రగట్టు గుట్ట ప్రాంతం లోని తెలంగాణ బాలికల గురుకుల హాస్టల్ లో దారుణ ఘటన చోటు చేసుకుంది. బుధవారం రాత్రి నిద్రిస్తున్న విద్యార్థులను ఎలుకలు కరిసాయి. రోజులాగే డార్మెటరీ లో నిద్రిస్తున్న ముగ్గురు బాలికలు రోహిణి ప్రియ, సోను సాయి, సంకీర్తన ల కాళ్ళు, చేతులను ఎలుకలు కొరకడం తో రక్తం కారడాన్ని గమనించిన హాస్టల్ యాజమాన్యం వారికి హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. చికిత్స అనంతరం పి హెచ్ సి డాక్టర్ భరత్ రెడ్డి తన సిబ్బంది తో హాస్టల్ కు వెళ్లి పరిశీలించారు.

# మహిళా హక్కుల కోసం నిరంతర పోరాటం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**నేదునూరి జ్యోతి జాతీయ మహిళా సమైఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**మండ సదాలక్ష్మి జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**హన్మకొండ మహా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శ్రామిక మహిళా దినోత్సవంగా మహిళల హక్కులు పోరాడి సాధించిన రోజుగా ప్రపంచ వ్యాప్తంగా మహిళలు నిర్వహించే హక్కుల రోజే మార్చి 8 అని నేదునూరి జ్యోతి, మండ సదాలక్ష్మి లు తెలిపారు. గురువారం వరంగల్ జిల్లా శివనగర్ లోని మహిళా సమైఖ్య కార్యాలయంలో రహేల అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ సమాజం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ఇంకా మహిళల పట్ల వివక్షత దోపిడీ, హత్యాచారాలు నిత్యకృత్యమైనాయని ఆవేదన వెలిబుచ్చారు. సమాజంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సాంఘికంగా సమానత్వం చెందినప్పుడు రాజకీయ రంగంలో సమాన భాగస్వామ్యం కల్పించి నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు 50% రిజర్వేషన్లు కల్పించి పెళ్లికి తులం బంగారం, మహిళలకు నెలకు 4000 రూ..వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ బాషామియ మాట్లాడుతూ మహిళలకు నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఎఫ్జిల్లా కార్యదర్శి లాదేళ్ల శరత్ భవాని, సౌందర్య, సువర్ణ, ఉమా, షహనాజ్ బేగం, విజయలక్ష్మి, షఫీనా, గౌతమి, మానస, తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర సమాచారంతో నివేదికలు సిద్ధం చేయాలి



**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం వరంగల్ కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించనున్న సమావేశానికి అధికారులు సమగ్రంగా సిద్ధం కావాలని ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న ప్రజా పాలన కార్యక్రమాలు, ప్రగతి ప్రణాళికల పై స్పష్టమైన సమాచారం సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవల పై 99 రోజుల ప్రగతిని సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా సేకరించి సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, అలాగే సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

